ఇక నీళ్లే.. నీళ్లు..



పీర్జాదిగూడలో వేగంగా జరుగుతున్న రిజర్వాయర్ పనులు

- తాగునీటి సమస్యకు శాశ్వత పరి ష్కార దిశగా 'పీర్జాదిగూడ'
- పీర్జాదిగూడలో రూ.45 కోట్లతో వాటర్ పనులు
- వేగంగా కొనసాగుతున్న రిజర్వాయర్, పైపులైన్ పనులు
- భవిష్యత్‌లో 24గంటలు నీరిచ్చే విధంగా ప్రణాళికలు

మేడిపల్లి: పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు రూ.45 కోట్ల వ్యయంతో రిజర్వాయర్లు, పైపులైన్ పనులు చేపట్టింది. ఈ పనులు పూర్తయితే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పీర్జాదిగూడ అడుగులు వేయనుంది. మిషన్ భగీరథ రెండో విడత చేపట్టిన ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి చేసి పీర్జాదిగూడ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉండే విధంగా పాలకవర్గం, అధికారులు పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించారు.



నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్

ప్రస్తుతం చేపట్టిన రిజర్వాయర్, పైపులైన్ పనులు పూర్తయితే అన్ని కాలనీల్లో ప్రజల అవసరాలకు సరిపడా తాగునీరు అందనుంది.

పీర్జాదిగూడలో 15,200 నల్లా కనెక్షన్లు..

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో అపార్టుమెంట్లు, ఇళ్లకు కలిపి మొత్తం 15,200 నల్లా కనెక్షన్లు ఉన్నాయి. ప్రతిరోజూ ప్రజలకు కోటి ఇరవై లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. మరో 2వేల ఇళ్లకు నూతన కనెక్షన్లు ఇవ్వాలంటూ దరఖాస్తులు రాగా వాటిని ప్రస్తుతం అధికారులు, పాలకవర్గం పరిశీలిస్తోంది. పాత కనెక్షన్లు, నూతనంగా ఇచ్చే కనెక్షన్లు కలుపుకుని రోజుకు కోటి నలభై లక్షల లీటర్లు సరఫరా చేయగలిగితే నగర ప్రజలందరికీ దాహార్తి తీరనుంది. వాటర్ వర్క్స్ విభాగానికి నెలకు రూ.60 లక్షల బిల్లు రూపంలో వస్తోంది. ఈ నెల నుంచి మెయింటెనెన్స్ కింద రూ.5 లక్షలు ఖర్చు చేస్తోంది.

గతంలో ఉన్న రిజర్వాయర్లు..

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో రైతు బజార్ వద్ద 25 లక్షల లీటర్ల కెపాసిటీ, పీఅండ్‌టీ కాలనీలో 10లక్షల లీటర్ల కెపాసిటీ, పీర్జాదిగూడ గుట్టపై 3లక్షల లీటర్ల కెపాసిటీ, చెన్నారెడ్డి ఎన్‌క్లేవ్ వద్ద 2లక్షల లీటర్ల కెపాసిటీ, పర్వతాపూర్ సాయి ఐశ్వర్య గుట్టపై 1.50లక్షల లీటర్ల కెపాసిటీ, బీబీ సాహెబ్ మక్త్ వద్ద 1.50లక్షల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్‌లు, రిజర్వాయర్లు ఉన్నాయి. పెరిగిన కాలనీలు, ప్రజలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని రిజర్వాయర్లు, పైపులైన్ పనులు చేపట్టనున్నారు.

రూ.45 కోట్లతో వేగంగా పనులు

పీర్జాదిగూడలో రూ.45 కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ ఫేస్–2 కింద తాగునీటి పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.30 కోట్ల వ్యయంతో 55 కి.మీ. మేర మంచినీటి పైపులైన్ పనులు జరుగుతున్నాయి. రూ.15 కోట్ల వ్యయంతో పీర్జాదిగూడ గుట్టపై 50లక్షల లీటర్లు, రైతు బజార్ వద్ద 20లక్షల లీటర్లు, పర్వతాపూర్ సాయిఐశ్వర్య గుట్టపై 20లక్షల లీటర్ల రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే పీర్జాదిగూడ నగర ప్రజలకు తాగునీటి ఉండదు.

"తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పీర్జాదిగూడలో తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మిషన్ భగీరథ్ ఫేస్–2 కింద చేపట్టిన రిజర్వాయర్లు, పైపులైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే తాగునీరు ప్రతిరోజూ సరఫరా చేస్తాం. అంతేగాకుండా పీర్జాదిగూడ నగర ప్రజలకు భవిష్యత్‌లో 24గంటలు తాగునీరు సరఫరా చేయాలని కోరుతూ మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ దానకిశోర్‌కు ప్రతిపాదనలు పంపించాం. పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. - జక్క వెంకట్‌రెడ్డి, మేయర్, పీర్జాదిగూడ

క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: 11కేవీ బోడుప్పల్, ఘట్‌కేసర్, ఆదర్శ్ నగర్, సిడిఎఫ్‌డి ఫీడర్ల పరిధిలోని పోల్స్ షిఫ్టింగ్ కారణంగా మంగళవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ భరత్‌నగర్, కుమ్మరిబస్తీ, అన్నపూర్ణ కాలనీ, బీరప్పగడ్డ, న్యూభరత్ నగర్, కావేరినగర్, ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, సాయిరాం నగర్, శ్రీనివాస హైట్స్, ఆదర్శ్‌నగర్ ఆనంద్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, గణేష్‌నగర్, ఉప్పల్ రహదారి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

గుల్మోర్ గార్డెన్స్ అధ్యక్షుడిగా ఎస్వీ కృష్ణ



మల్లాపూర్: మల్లాపూర్ గుల్మోర్ గార్డెన్స్ అపార్ట్‌మెంట్స్ అధ్యక్షుడిగా ఎస్వీ కృష్ణ(కిట్టు) ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎస్వీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి సుప్రియ సాగర్, కోశాధికారి రాజన్ బాబు ఎన్నికయ్యారు. అనంతరం ఎస్వీ కృష్ణ మాట్లాడుతూ.. గుల్మోర్ గార్డెన్స్ అపాంట్‌మెంట్ వాసుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ వేయనున్నట్లు పేర్కొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి



చర్లపల్లి ఫేజ్–3 అసోసియేషన్ హాల్‌లో సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కుషాయిగూడ: అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేసే విధానంపై రెడ్‌క్రాస్ సొసైటీ వారు సోమవారం చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్–3లోని చర్లపల్లి ఇండస్ట్రీయల్ అసోసియేషన్ హాల్‌లో పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. గుండెనొప్పి వచ్చిన సమయంలో ప్రాథమికంగా చేయాల్సిన సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ మేడ్చల్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.యం.రాజేశ్వర్‌రావు తెలిపారు. సీపీఆర్ చేసే విధానం, మెళకువలను వివరించారు. కార్యక్రమంలో ఐలా చైర్మన్ రోషిరెడ్డి, ఫేజ్–3 అధ్యక్షుడు ఎం.రమేష్, వెంకటరామిరెడ్డి, సురేష్, శ్రీనివాస్, శేషిరెడ్డి, సతీష్‌బాబు, రాజశేఖర్, వెంకటరావు, రాజ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దీనదయాళ్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



దీనదయాళ్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: మౌలాలి డివిజన్ దీనదయాళ్‌నగర్‌లో సోమవారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్‌యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నాలా సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు వేడుకున్నారు. కాలనీలోని నాలా సమస్యతో కొందరు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని, ఉన్నవారు నాలాతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

నియామకం



అర్జున్‌రావు

బోడుప్పల్: ద్వారకానగర్‌కు చెందిన అరుదేరావు యామన్నగారి అర్జున్ రావు బోడుప్పల్ నగర పాలక సంస్థ స్టాండింగ్ కౌన్సెల్‌గా నియమితులయ్యారు. ఈమేరకు ఉన్నతాధికారుల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. బోడుప్పల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక బోడుప్పల్ నగర పాలక సంస్థకు చెందిన జిల్లా పరిధిలో వచ్చే కేసులను తాను వాదించనున్నట్లు వెల్లడించారు. తనకు పదవి రావడానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మేడిపల్లి: ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. 23వ డివిజన్ న్యూసాయినగర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం రెండో విడత చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మేనేజర్ జ్యోతిరెడ్డి, కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

చెరువులకు పూర్వవైభవం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: అల్వాల్‌లో ఉన్న కొత్త చెరువు, చిన్నరాయుడి చెరువులు కాలుష్యం, గుర్రపు డెక్కతో నిండిపోయాయని దాని వల్ల దోమలు బెడద తీవ్రమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. పురపాలక శాఖ కార్యదర్శి అరవింద్‌కుమార్, కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఇతర అధికారులతో కలిసి సోమవారం అల్వాల్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులలో డ్రైనేజీ, మురుగుతో పరిసరాలు దుర్గంధంతో నిండిపోయాయని, దానికితోడు దోమలు వృద్ధి చెంది కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని వివరించారు. చెరువుల్లో మురుగు నీరు కలవకుండా బాక్స్‌డ్రైన్లు కట్టి చెరువుల్లో పూడిక తొలగించి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జితేంద్రనాథ్, జోనల్ కమిషనర్ మమత, ఎస్సీ చిన్నారెడ్డి, డిప్యూటీ కమిషనర్ నాగమణి, ఎస్ఎన్‌డీపీ డీఈ పవన్, అల్వాల్ ఈఈ రాజు, డీఈలు, ఏఈలు తదితరులు ఉన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా..

మౌలాలి: డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, లక్ష్మీనగర్, క్రియేటివ్‌నగర్, గాయత్రినగర్, ఆండాల్ నగర్, షఫీనగర్, హనుమాన్‌నగర్, శంకరయ్య కాలనీలో రూ.2 కోట్లతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, నాయకులు అమీనుద్దీన్, జీఎస్‌వీ.సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, భాగ్యనందరావు, సత్తయ్య, భాస్కర్, ఆదినారాయణ, ఇబ్రహీం, చందు, మోహన్‌రెడ్డి, సంతోష్‌రాందాస్, దినేష్, షకీల్, శైలేందర్, దుర్గేష్, సందీప్‌గౌడ్, రఘుయాదవ్, సూరి, బాలకృష్ణ, ఆగమయ్య, బాలరాజుయాదవ్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



అరవింద్‌కుమార్‌కు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



ఇందిరానెహ్రూనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న నందికంటి శ్రీధర్

గౌతంనగర్: ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, జీవన్‌రెడ్డి, షేక్, భరత్, యాదగిరి, ప్రవీణ్, సాయి, శేఖర్, గుత్తి రాంచందర్, సూర్యప్రకాష్, రాములు, వినోద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు డబుల్ ఇళ్లు ఇవ్వాలి

మల్కాజిగిరి: ప్రభుత్వ జీవో ప్రకారం దివ్యాంగులకు 5 శాతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. సోమవారం మల్కాజిగిరి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్లి డీఆర్‌ఓ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం.. జిల్లాల పరిమితి లేకుండా దివ్యాంగులకు డబుల్ ఇళ్లను కేటాయించాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి 8 సంవత్సరాలు గడిచినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించలేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాం చందర్‌మాదిగ, రహమాన్, మల్లేష్, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి

బోడుప్పల్: సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. 8వ డివిజన్ బుడగ జంగాల కాలనీలో, 23వ డివిజన్ పరిధిలోని జ్యోతినగర్‌లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కమిషనర్ వాణిరెడ్డితో కలిసి 23వ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రా చెరువు నాలా పనులను, కల్వర్టును పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరతిగతిన పూర్తి చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ వాణిరెడ్డి, కార్పొరేటర్లు రాసాల వెంకటేశ్ యాదవ్, సీసా వెంకటేశ్‌గౌడ్, డీఈ శారద, నాయకులు చంటి శ్రీనివాస్, పడతం లోకేశ్, మోతే రాజు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శిస్తున్న మేయర్, కమిషనర్

మతసామరస్యానికి ప్రతీక రంజాన్



రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్



రంజాన్ కానుకలు అందజేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ అని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నేత, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. రంజాన్ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం మీర్‌పేట్–హెచ్‌బీ కాలనీ డివిజన్, ఎన్‌టీఆర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ముస్లింలను రంజాన్ కానుకలను అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ రిజ్వాన్, కృష్ణమూర్తి, మేడల మల్లికార్జున్‌గౌడ్, అబ్దుల్ రషీద్, వంజరి సంతోష్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

తోఫాల పంపిణీ..

ప్రభుత్వం అందజేసిన రంజాన్ తోఫాలను సోమవారం కార్పొరేటర్ ప్రభుదాస్ ముస్లింలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, అలీమొద్దీన్, నిస్సార్ అహ్మద్, షకీల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు..

మల్లాపూర్: జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బాబానగర్‌లోని మజీద్ ఈ నూర్ గౌసియా మసీదులో సుమారు 700 ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు మహ్మద్ జబ్బర్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి తోఫిక్, నాయకులు ఆజామ్, జిలానీ, సమీర్, షేక్ రఫ్కీ, ఖాదర్ యుసఫ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సంపూర్ణ సహకారం

కుషాయిగూడ: జేఎన్‌యూఆర్ఎం కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికై న చర్లపల్లి డివిజన్, జేఎన్‌యూఆర్ఎం కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఆమె అభినందించి ఘనంగా సత్కరించారు. తనపై విశ్వాసంతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ముత్యాలును అత్యధిక మెజారిటీతో గెలిపించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక చొరవతో కాలనీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. అంతా సమష్టిగా కృషిచేసి కాలనీని అభివృద్ధి పథంలో నిలుపుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, బొడిగె ప్రభుగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రాజు, నర్సింహ వంశరాజ్, మురళి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



జెఎన్‌యూఆర్ఎం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

మతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీలను నమ్మొద్దు

ఉప్పల్: మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీలను నమ్మొద్దని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. సోమవారం బ్యాంక్ కాలనీలోని దర్గా షా హజ్రత్ మదీనా, జనిడా భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం పేద ముస్లింలకు తోఫాలను అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని మతాలను గౌరవిస్తూ ఆదరిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్, జావిద్, ఏక్ మినార్ మజీద్ అధ్యక్షుడు ఖాజా మోహిద్దీన్, సాబేర్ పాషా, ఫరూక్ బాబా, బజార్ జగన్నాథ్ గౌడ్, ఎదుల కొండల్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్, ఫొటో బాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫాలను అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

పార్కు స్థలాల ఆక్రమణలపై ఆగ్రహం

అల్వాల్: పార్కు స్థలాల ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారుల పనితీరుపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీల ఏర్పాటు సమయంలో లే అవుట్లో సూచించిన ఖాళీ స్థలాలను ప్లాట్లుగా మార్చి నిర్మాణాలు జరుగుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై అధికారుల పనితీరును తప్పుబట్టారు. సోమవారం ఓల్డ్ అల్వాల్ శ్రీనగర్ కాలనీలో పార్కు స్థలం ఆక్రమణకు గురవుతోందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణాన్ని సత్వరమే నిలిపివేయడంతో పాటు మంజూరు చేసిన అనుమతులను రద్దు చేయాలని అధికారులకు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

త్వరలో సీసీ రోడ్డు వేయిస్తాం



కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌కు వినతి పత్రం అందజేస్తున్న సంస్కృతి హిల్స్‌వాసులు

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి హిల్స్ అపార్ట్‌మెంట్స్ ఇరువైపులా సీసీ రోడ్డు వేయాలని కోరుతూ సోమవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులతో మాట్లాడి త్వరలోనే సీసీ రోడ్డు వేయిస్తామని వారికి హామీ ఇచ్చారు. బండ శేఖర్‌రెడ్డి, మహ్మద్ హమీద్, సంగయ్య, సంతోష్, మహంత్, వెంకన్న, అబ్దుల్, జబ్బర్, పాపన్న తదితరులు ఉన్నారు.

చిలుకానగర్ కార్పొరేటర్‌కు ఉగాది జాతీయ బంగారు నంది అవార్డు

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతకు వాకూరి ఫౌండేషన్ కవి సమ్మేళనం దయాస్ అవార్డ్స్ వారి ఆధ్వర్యంలో ఉగాది జాతీయ బంగారు నంది అవార్డును అందజేశారు. సమస్యలను పరిష్కరించడంలో చేసిన కృషిని గుర్తించిన సంస్థ హరిహరా కళాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, దైవజ్ఞశర్మ చేతులమీదుగా అవార్డును అందజేశారు. అవకాశం కల్పించిన మంత్రి సత్యవతి రాథోడ్, మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తిచేయాలి



కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: సీవరేజీ పైపులైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ జలమండలి అధికారులకు సూచించారు. సోమవారం విష్ణుపురికాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలన్నారు. సీవరేజ్ పనులు పూర్తయిన తర్వాత సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్, అజయ్, సునీల్‌యాదవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓయో రూమ్స్ మేనేజర్ ఆత్మహత్య



సచిన్‌సింగ్ (ఫైల్)

మల్కాజిగిరి: ఓయో హోటల్‌లో మేనేజర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ కుషమ్ కాష్ గ్రామానికి చెందిన అనురధ్‌సింగ్, సచిన్‌సింగ్(30) ఇద్దరూ నాచారం మల్లాపూర్‌లో ఉంటూ ఓయో హోటల్‌లో పనిచేస్తున్నారు. మూడు నెలలుగా మల్కాజిగిరి మారుతీనగర్‌లోని సాయి మాన్సన్ ఓయో హోటల్ నిర్వహిస్తున్నాడు. 16వ తేదీ రాత్రి తన రూమ్‌లోకి వెళ్లిన సచిన్‌సింగ్ తలుపు తీయలేదు. తలుపు పగులగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొనని దర్యాప్తు చేస్తున్నారు.

తేజేంద్రవర్మకు జీనియస్ అవార్డు



మేడిపల్లి: పీర్జాదిగూడ రవీంద్ర భారతి స్కూల్‌లో చదివే తేజేంద్రవర్మను జీనియస్ అవార్డు వరించింది. 1వ తరగతి చదువుతున్న తేజేంద్రవర్మకు సీవీ రామన్ యంగ్ జీనియస్ టెస్ట్‌లో డిస్ట్రిక్ సెకండ్ ర్యాంక్ వచ్చింది. సోమవారం నాంపల్లిలోని రవీంద్రభారతి ఆడిటోరియం ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో అవార్డు అందుకోగా పాఠశాల నిర్వాహకులు అభినందించారు.